# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రాపురం, ఏప్రిల్ 24 సిరి న్యూస్ః**

ప్రజల అవసరాలకు. అనుగుణంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలో 44 లక్ష రూపాయలతో చేపట్టనున్న పార్క్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు, ఎల్ఐజీ కాలనీలో 23 లక్షల రూపాయలతో పార్కు పునరుద్ధరణ పనులు, హెచ్ఐజి కాలనీలో 28 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలో శ్రీనివాస నగర్ కాలనీలోని బాలవిహార్ పార్కులో 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు, పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : పీఈటీ ఎం. శ్రీనాథ్

**నారాయణఖేడ్ ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**



ఫుట్‌బాల్, కబడ్డీ క్రీడాకారులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని పీఈటీ ఎం.శ్రీనాథ్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. జిల్లా యువజన, క్రీడాశాఖ, స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు 2025 వార్షిక సంవత్సరానికి గాను మే 1 నుండి 31 వరకు ఫుట్‌బాల్, కబడ్డీ కోచింగ్ సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో 10, నగర ప్రాంతాల్లో 12 సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుజాల్పూర్‌లో ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్,నారాయణఖేడ్ పట్టణంలో కబడ్డీ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం: 6 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత శిక్షణా శిబిరాలు క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 966044730 ఈ నెంబర్ పై సంప్రదించవలన్నారు.

## గంజాయి పట్టివేత

**నారాయణఖే డ్ ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**



సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి అక్రమంగా ఎండు గంజాయి సరఫరాకు సిద్ధంగా ఉంచిన అబ్బేద్ద, శివారు కింది తండాకు చెందిన నేనావత్ సంతోష్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 800 గ్రాముల ఎండు గంజాయిని, 2 సెల్ ఫోన్లను, ఒక బజాజ్ పల్సర్ బైకును స్వాధీనపరచుకుని నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు.మరో కేసులో అక్రమంగా దొంగచాటున గంజాయి పంటను సాగు చేస్తున్న అబ్బెంద, శివారు కింది తండాకు చెందిన కడావత్ చందర్,వ్యవసాయ భూమిలో ఉన్న 5 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నింది తుడు పరారిలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.ఈ దాడు లలో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సీఐ దుబ్బాక శంకర్, ఎస్ఐలు అనుదీప్ , హనుమంతు, కానిస్టేబుళ్ళు అంజిరెడ్డి, అరుణ జ్యోతి, రాజేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చేగుంట ఏప్రిల్ 24 సిరి న్యూస్**

మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. గజ్వేల్ నుండి ధర్మారం వైపు వస్తున్న ఒక ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన గఫూర్ (42) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన 108 సిబ్బంది గాయపడిన గఫూర్ ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో చనిపోయారు, విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చౌటకూర్, ఏప్రిల్ 24 సిరి న్యూస్ః**



సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి నత్తి దశరథ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.అతి త్వరలో పెన్షన్ 4000 కు పెంపు ,ఇందిరమ్మ ఇల్లు పార్టీలకతీతంగా ఇవ్వబో తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ఉపఅధ్యక్షుడు రామ గౌడ్, గ్రామ అధ్యక్షుడు రమేష్, మైనార్టీ ఉపాధ్యక్షుడు కైసర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పు శంకర్, సీనియర్ నాయకులు గోవర్ధన్ ముదిరాజ్, కిషోర్ గౌడ్, నాగమయ్య పంతులు, శీను, లక్ష్మారెడ్డి, జనార్ధన్ పాల్గొన్నారు.

## రామ్ చందర్ రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు

**చౌటకూర్, ఏప్రిల్ 24 సిరి న్యూస్ః**



మంత్రి దామోదర రాజనర్సింహ సోదరుడు రామ చందర్ రాజనర్సింహ జన్మదినంసందర్భంగా గురువారం చౌటదకూర్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి మౌలానా భానుచందర్, గాండ్ల విక్రమ్ రమేష్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నల్ల పోచమ్మ తల్లికి కలెక్టర్ ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**



నియోజకవర్గం పరిధిలోని మనూర్ మండలం బోరంచ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం బోరంచ పోచమ్మ తల్లి ఆలయంలో గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, హదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా.పి.సంజీవరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి అమ్మవారి ఫోటోలు బహూకరించారు. ఆ తరువాత బోరంచ గ్రామంలోని సాంబశివాలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, భోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన వాహనదారులకు జైలు శిక్ష

**ఝరాసంగం, ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**

ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇరువురికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించినట్లు ఎస్.ఐ నరేష్ గురువారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఝరాసంగం మండల కేంద్రంలో వాహనాల వాహన తనిఖీచేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇరువురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, గురువారం కోర్టుకు తరలించగా న్యాయమూర్తి వారికి రెండవసారి మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు ఎవరు నడిపిన చర్యలు తప్పవని హెచ్చరించారు.